క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ కరపత్రాలను మాల సంఘాల జేఏసీ, టీమ్ నిజామాబాద్ ఇన్‌చార్జి చెరుకు రాంచందర్ ఆవిష్కరించారు. ఈనెల 10న నిజామాబాద్ జిల్లాలో జరిగే సమ్మేళనాన్ని జయప్రదం చేయాలన్నారు. మాల మహానాడు జాతీయ వర్కింగ్‌ప్రెసిడెంట్ గైని గంగారాం, టీమ్ కన్వీనర్ ఉదయ్‌కుమార్, ఎడ్లనాగరాజు, ఎల్లం, విజయ్‌కుమార్, పులిజై పాల్, సుంకరి మోహన్, వినయ్, సోమ్‌దాస్, దేవిదాస్, నీరడి లక్ష్మన్ ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగ సమస్యలపై విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కోటగల్లి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. నాయకులు దేవిక, రమ్య, సన బేగం, శ్రీజ పాల్గొన్నారు.

డీఈవోకు వినతి



నిజామాబాద్‌అర్బన్: సమగ్ర సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు వెసులుబాటు కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శుక్రవారం డీఈవోకు వినతిపత్రం అందించారు. సంఘం అధ్యక్షుడు సత్యానంద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ఉదయం నుంచే సర్వే చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. వారి వెంట సహాయకులను నియమించాలని కోరారు. సత్యానంద్, రమేష్, వెంకటరమణ ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



మోపాల్: మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రాములు నాయక్ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణాకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లకు ప్రజలందరూ సహకరించాలని సూచించారు. సర్వే చేపట్టే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఇంటి వివరాలు సేకరించాలని, సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఎంపీఓ కిరణ్‌కుమార్, ఏఎస్‌ఓ సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లకు స్టిక్కర్ లేకుంటే సమాచారమివ్వాలి..

మోపాల్ మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు సంబంధించిన హౌజింగ్ లిస్ట్ పూర్తి చేసి స్టిక్కర్లు అతికించామని, ఎవరికైనా హౌజింగ్ స్టిక్కర్ కాకుంటే గ్రామపంచాయతీ కార్యదర్శికి సమాచారమివ్వాలని ఎంపీడీవో రాములు నాయక్ ఒక ప్రకటనలో సూచించారు. నేటి నుంచి హౌజింగ్ స్టిక్కర్ పూర్తయిన కుటుంబాల పూర్తి వివరాలు ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు సేకరిస్తారని తెలిపారు.

గ్రంథాలయ సమస్యలు పరిష్కరిస్తా



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరిస్తానని, సౌకర్యాలు, బుక్స్ కొరత ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గ్రంథాలయ సిబ్బందితోపాటు, విద్యార్థులతో సమస్యలను తెలుసుకున్నారు. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్‌కుమార్ తదితులు ఉన్నారు.

అధ్వానంగా బస్ షెల్టర్లు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



సారంగాపూర్‌లోని బస్ షెల్టర్

నిజామాబాద్ రూరల్: నగర కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో బస్‌షెల్టర్లు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ముబారక్‌నగర్, మారుతినగర్, గంగాస్థాన్ ఫేజ్‌-1, 2లలో బస్‌షెల్టర్లు ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు బస్ ఎక్కడ ఎక్కాలో తెలియక అయోమయంలో పడుతున్నారు. ముఖ్యంగా ఒకటవ డివిజన్ కాలూరు, ఖానాపూర్ గ్రామాల్లో బస్సు షెల్టర్లు లేకపోవడంతో కాలూరు, ఖానాపూర్ వాసులు ఇబ్బందులపాలవుతున్నారు. ఎండకు, వానకు, చలికి ఇబ్బందులు పడుతూ చెట్లకింద నిలబడి బస్సు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. నగర కార్పొరేషన్‌లోని విలీన గ్రామాలైన కాలూర్, ఖానాపూర్, ముబారక్‌నగర్, సారంగాపూర్ , మాధవనగర్ డివిజన్ బస్సులు షెల్టర్లు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా గంగాస్థాన్, మారుతినగర్, ముబారక్‌నగర్, ఆర్మూర్ వెళ్లే రోడ్డులో నూతనంగా నిర్మించిన భవనాల కారణంగా బస్‌షెల్టర్లు ప్రయాణికులకు కనిపించడం లేదు. దీంతో బస్సు ఎక్కడ నిలుపుతున్నారో అనే విషయం తెలియక జిల్లా కేంద్రంలోని బస్‌స్టేషన్‌కు వచ్చి బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్‌టీసీ సిబ్బంది ప్రయాణికుల అవస్థలను గుర్తించి ఇప్పటికైనా బస్‌షెల్టర్లను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రయాణికులకు కనిపించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఖానాపూర్, కాలూరులో బస్‌షెల్టర్లను పునరుద్దరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



విలీన డివిజన్లలో ఉన్న బస్‌షెల్టర్లు అధ్వానంగా మారాయి. అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చూడాలి. పురాతనమైన బస్‌షెల్టర్లకు మరమ్మతులు నిర్వహించి, అందుబాటులోకి తీసుకరావాలి.

-అబ్బాయిగారి మహేశ్, ఖానాపూర్

మరమ్మతులు చేపట్టాలి



సారంగాపూర్‌లోని బస్‌షెల్టర్ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో బస్ కోసం ఎదురుచూసే వారు రోడ్డుపైనే నిలబడుతుండటంతో కొన్నిసార్లు ప్రమాదా లు కూడా జరుగుతున్నాయి. అధికారులు బస్‌షెల్టర్‌ను మరమ్మతులు చేపట్టాలి.

-అఫ్సర్‌నవాజొద్దీన్, సారంగాపూర్

రామాయణం, రాజ్యాంగమే బీజేపీకి ఆదర్శం



విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను ప్రదానం చేసిన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఘనంగా వాల్మీకి జయంతి ముగింపు వేడుకలు

సుభాష్‌నగర్: వాల్మీకి రాసిన రామాయణం, అంబేడ్కర్ రాసిన రాజ్యాంగమే బీజేపీకి ఆదర్శమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. రామాయణం, రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తోందన్నారు. నగరంలోని అంబేడ్కర్‌భవన్‌లో శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన వాల్మీకి జయంతి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. వాల్మీకి జయంతి సందర్భంగా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసే కార్యక్రమాన్ని చేపట్టిన ఎస్సీ మోర్చా కమిటీని ఆయన అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, మెడల్స్ ప్రదానం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, దేవర్ సంజు, పవర్ సాయినాథ్, బోత్ శేఖర్, ముత్యాలు, కిరణ్ పాల్గొన్నారు.

సీఎం హైదరాబాద్ నుంచి పాదయాత్ర చేయాలి

సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి నల్గొండ నుంచి పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే హైదరాబాద్ నుంచి పాదయాత్ర చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక పాదయాత్రపై అర్బన్ ఎమ్మెల్యే శుక్రవారం ఒక ప్రకటనలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఎం పుట్టినరోజున మూసీ పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే అబద్ధపు ప్రచారానికి శ్రీకారం చుట్టడం సిగ్గుచేటన్నారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ నాయకులు రూ.లక్ష కోట్లు దోచుకుంటామంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పేదల ఇళ్లు కూల్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సీఎం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గుంతల రహదారికి మరమ్మతులు చేపట్టరూ..



ఇందల్వాయి: ఇందల్వాయి-ధర్పల్లి రోడ్డు మార్గం పూర్తిస్థాయిలో మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల క్రితం రోడ్డు పునర్ నిర్మాణ పనులు జరిగినా ఎల్లరెడ్డిపల్లె-అన్నాస్‌పల్లి గ్రామాల మధ్య అక్కడక్కడ పనులు పూర్తవ లేదు. దీంతో గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాల పాలయ్యారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ట్రస్మా సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కిశోర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, రమేష్, ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీలుగా ప్రవీణ్, సురేష్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కార్తీక్, రాజేశ్వర్‌గౌడ్ ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

డీఈవోని కలిసిన నాయకులు



నిజామాబాద్‌అర్బన్: నూతన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌ను శుక్రవారం నగరంలో ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) ఆధ్వర్యంలో కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. సుధాకర్, వెంకన్న, హేమలత, విఠల్, కిరణ్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌అర్బన్: జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను శుక్రవారం ఏబీవీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ నరేష్, సంఘటన మంత్రి రాజుసాగర్, కన్వీనర్ శశికుమార్, తెయూ నాయకుడు శశాంక్ పాల్గొన్నారు

విద్యార్థులకు పోటీలు



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్/కాలేజ్ విద్యార్థులకు శుక్రవారం మిట్టపల్లిలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'దేశ సమగ్రత- శ్రేయస్సు' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. డీజీఎం ప్రభాకర్, వంశీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: జాతీయస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఎస్‌కె అర్బాస్ ఎంపికైనట్లు పాఠశాల పీడీ నాగేష్ శుక్రవారం తెలిపారు. హర్యానా రాష్ట్రంలో త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొంటారని పీడీ తెలిపారు.

డైమండ్ జూబ్లీ వేడుకలకు..



సిరికొండ: స్కౌట్స్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న వేడుకలకు రాష్ట్ర ప్రతినిధి సాల్మన్ గైడ్ కెప్టెన్ వనిత ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు జిల్లా నుంచి ఎంపికయ్యారన్నారు.

తెలంగాణలో టీడీపీ అధికారంలోకి రావాలి

నిజామాబాద్ రూరల్: తెలంగాణలో టీడీపీ అధికారంలోకి రావాలని పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్ పేర్కొన్నారు. ఖానాపూర్‌లో శుక్రవారం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు బొబ్బ నరసింహరావు, అంబిక సత్యనారాయణ, దేవమ్మ, సురేష్, లవంగ రాజు, లొల్ల ప్రశాంత్, స్వామి, పసుల రాజు పాల్గొన్నారు

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఆర్‌ఎంపీ, పీఎంపీలు



నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఆర్‌ఎంపీ, పీఎంపీ ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకులు చొప్పరి శంకర్, పుల్గం మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి

నిజామాబాద్ సిటీ: అమాయకులకు అధిక వడ్డీలకు డబ్బులిచ్చి వారి ప్రాణాలను తీస్తున్న వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లి ఎన్‌ఆర్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఇద్దరి ఆత్మహత్యకు కారణమైన వడ్డీ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వేల్పూరు భూమయ్య, జెల్ల మురళీ తదితరులున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రుద్రూర్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై సాయన్న అన్నారు. మండల కేంద్రంలోని బోయిగల్లిలో శుక్రవారం రాత్రి పోలీస్ కళా బృందం పలు అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అత్యవసర సమయాల్లో 100 డయల్ ఉపయోగించాలని సూచించారు. కళా బృందం సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు టీయూసీఐ జిల్లా సదస్సు

నిజామాబాద్ సిటీ: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10న జిల్లాకేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకుడు ముష్క సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు కార్మికులు పెద్దసంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



దమన్నపేటలో గాలికుంటు టీకాలను పరిశీలిస్తున్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణ అధికారి స్వామిరెడ్డి



తూంపల్లిలో..



బోర్గాం(పి) పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

ధర్పల్లి/సిరికొండ: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వేసే వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పర్యవేక్షణ అధికారి స్వామి రెడ్డి పాడి రైతులకు తెలిపారు. మండలంలోని దమన్నపేట్ గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని స్వామిరెడ్డి, సహాయ సంచాకులు బస్వరెడ్డి తనిఖీ చేసి, పశు వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. స్వామిరెడ్డి మాట్లాడుతూ.. పశువుల్లో వచ్చే గాలికుంటి వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సహాయసంచాకులు కిరణ్ దేశ్ పాండే , మండల పశు వైద్యాధికారి అభిషేక్, ప్రజ్ఞ, వీఏ శివకుమార్, చంద్రశేఖర్, శ్రీనివాస్, సతీష్, రంజిత్, గోపాల మిత్రులు సర్దార్ , మహిపాల్ ఉన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి)లో పశువులకు శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశువైద్యాధికారి బాబూరావు వేశారు. వీడీసీ ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, పశువైద్యులు శిరీష, సిబ్బంది రమేష్, పోచయ్య, గంగారాం, పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



డిచ్‌పల్లి మానవత సదన్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు కేకులు కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. అలాగే పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి, విపుల్‌గౌడ్, విక్కీయాద్, వేణురాజ్, ప్రీతం, మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ, మహిళా నేతలు ఉష, చంద్రకళ, రేవతి, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో..



సిరికొండలో..



జక్రాన్‌పల్లిలో..



మోపాల్ కేజీబీవీలో..

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,500	వెండి(కిలో)	97,000
22 క్యారెట్స్	74,277	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పషియన్)

స్క్రీన్-1	అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 క(తెలుగు)- 4.30 10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30
స్క్రీన్-3	అమరన్ -10.20, 4.20, 10.35 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30
స్క్రీన్-2	అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45
స్క్రీన్-4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)